ఆలయ అభివృద్ధికి సహకరించాలి

ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు

శామీర్‌పేట్, మార్చి11: కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిం చాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులను మల్లారెడ్డి ఆత్మీయంగా సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

ఘట్ కేసర్, మార్చి 11: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘట్‌కేసర్‌లోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, అదనపు ప్రధాన కార్యదర్శి నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి, జేసీఐ అధ్యక్షురాలు డాక్టర్ అమితా శర్మ, అంబిక పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్:మహిళా అధికారులను ఘనంగా సత్కరిస్తున్న నూర్

నేరేడ్‌మెట్, మార్చి 11: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జెడ్ ఆర్ యూసీసీ సభ్యులు నూర్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా అధికారులు అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్లు సికింద్రాబాద్ డివిజన్ జి. సుచరిత రెడ్డి, హైదరాబాద్ డివిజన్ కే. భాగ్యం, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కే. వందనతో పాటు లిల్లి మోడల్ హైస్కూల్ అజ్రా సయూద్, సునీతను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మల్కాజిగిరి స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏ.విస్వామి, శంకర్‌రావు, సుధ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం



ఉప్పలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- ఉప్పల్,నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేస్తాం..
- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రామంతాపూర్/ఉప్పల్, మార్చి 11: హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధి రామంతాపూర్, ఉప్పల్ డివిజన్ లలో దాదాపు రూ.50కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, నగర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మూసీనది ప్రక్షాళనలో భాగంగా మూసీ పరీవాహక ప్రాంతాల వారికి తాగునీరు,స్వచ్ఛమైన గాలిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఉప్పల్,నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం అవరోధాలను గుర్తించి సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనుల వేగవంతానికి కృషి చేస్తున్నామన్నారు.హైదరాబాద్ నాలుగు దిక్కులా సమతుల్యమైన అభివృద్ధిలో భాగంగా ఉప్పల్, ఘట్‌కేసర్ కారిడార్‌లో పరిశ్రమలు,ఇతర ఉపాధి అవకాశాల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

భగాయత్‌లో అక్రమ నిర్మాణాలపై మంత్రిక్రి, ఎమ్మెల్యే ఫిర్యాదు

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, దాన్ని జీహెహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలకు రోడ్లు తాగునీరు, డ్రైనేజీ తదితర పనులకు సహకారం అందించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,జీహెహెచ్ఎంసీమేయర్ గద్వాల్ విజయలక్ష్మి,నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి,గీత, శ్రీదేవి, ఆలయ చైర్మన్ ఆగిరెడ్డి ,పావనీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, నాగేశ్వరరావు సర్వబాబు యాదవ్,నాయకులు మురళి గౌడ్, తౌఫిక్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులోని ఖాళీ స్థలాన్ని ఆటస్థలంగామార్చాలి

రామంతాపూర్ చిన్న చెరువులోని ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యార్థులకు ఆటస్థలంగా మార్చాలని కోరుతూ ప్రజావాణి సంస్థ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్ చెరువు చుట్టూ పూర్తి స్థాయిలో కంచె నిర్మాణం చేపట్టి కబ్జాకు గురికాకుండా కాపాడి చెరువును వర్షపు నీటితో నింపి భూగర్భ జలాలను పెంచాలని,అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని చిన్న చెరువును పూర్తి స్థాయిలో పరిరక్షించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు శ్రీనివాస్,, భీష్మాచారి పాల్గొన్నారు.

బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటన

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్సీ హేమంత్ కేశవ్ పాటిల్

మల్లాపూర్, మార్చి11: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని బండబావి ప్రాంతంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌గార్లతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం పర్యటించారు. బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం ,తదితర అంశాలపై జోనల్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కార్యాచరణ చేపడుతామని, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ సీఈ భాస్కర్ రెడ్డి, ఎస్ఈ నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్స్ డీఈ ఉమారాణి,ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీఈ రూప, ఏఈ లింగరావ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ స్థానిక నాయకులు జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, రాకేశ్, వేణుగౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ పాల్గొన్నారు.

క్లబ్ హౌస్ స్థలం కబ్జాకు యత్నం

సోమారం గ్రామంలోని హ్యాపీ హోం వెంచర్‌లోని క్లబ్ హౌస్ వద్ద ఆంపీ థియేటర్‌ను కూల్చివేసిన దృశ్యం

మేడ్చల్ రూరల్, మార్చి 11: మండలంలోని సోమారం గ్రామంలోని హ్యాపీ హోమ్ వెంచర్‌లోని క్లబ్ హౌస్ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నం జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామగ్రామ శివారులో 20ఏళ్ల క్రితం 100 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో అప్పట్లో సుమారు ఎకరం పైగా గల స్థలాన్ని నేచర్ క్లబ్ పేరుతో క్లబ్ హౌస్ ఏర్పాటు ఏర్పాటుచేసి అక్కడ నిర్మించిన హంపీ థియేటర్ రెండు రోజులుగా కొందరు వ్యక్తులు పూడ్చి వేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లబ్ హౌస్ ఏర్పాటుచేసిన స్థలాన్ని గ్రామపంచాయతీ గానీ హెచ్ఎండీఏకు కానీ బదిలీ చేయకుండా వెంచర్ నిర్వాహకుల పేరుతోనే రిజిస్టర్ అయి ఉందని, లేఅవుట్ చేసిన సమయంలో ప్లాట్ల క్రయవిక్రయాలు చూసుకున్న బాలకృష్ణారెడ్డి పేరుతో ఉన్న ఈ స్థలం ఇప్పుడు విక్రయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం గ్రామపంచాయతీ అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు పట్టించుకోని క్లబ్‌హౌస్ స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలంలో భూ దందా

- రూ.5 లక్షలు ఇచ్చుకో... ఇల్లు కట్టుకో
- మూడు నెలల్లో 30 అక్రమ నిర్మాణాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

బోడుప్పల్, మార్చి 11: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని 12, 13 డివిజన్లోని ప్రభుత్వ స్థలానికి రాత్రికి రాత్రే రెక్కలు వస్తున్నాయని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ఆరోపించారు. మంగళవారం గౌతమ్‌నగర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బోడుప్పల్ సర్వే నంబర్ 63 బై 28 నుంచి 63 బై 39 లో 1984 సంవత్సరంలో లేఔట్ ఏర్పాటు చేశారు. కానీ అది ప్రభుత్వ స్థలం అని అధికారులు నిర్ధారించి అందులోని క్రయవిక్రయాలను నిలిపివేశారని తెలిపారు. కాగా స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలతో మూడు నెలల్లో 30 అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ స్థలానికి నోటరీ దస్తావేజులు సృష్టించి 50 చదరపు గజాల స్థలాన్ని రూ 5 లక్షలు చొప్పున సుమారు 30 మందికి విక్రయించి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టారని ఆయన ఆరోపించారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మీసాల కృష్ణ.

అక్రమ నిర్మాణాలపై బీఆర్ఎస్ కార్యాచరణ

ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోలేని పక్షంలో బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం,కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేపడతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి చంటి శ్రీనివాస్, నాయకులు సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

బాల్‌రాజ్(ఫైల్)

జవహర్ నగర్, మార్చి 11: వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... దమ్మాయి గూడలోని ఇందిరమ్మకాలనీలో కుర్మి బాలరాజ్, భార్య బాలమణి, కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఈనెల 6న బాల్‌రాజ్(55) ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో అతడి అచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. భార్య బాలమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అధ్వానంగా మున్సిపాలిటీ అంతర్గత రోడ్లు

పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ గ్రామంలోని ఓయూ కాలనీ రోడ్డు

పోచారం,మార్చి11: పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో ఉన్న అంతర్గత రోడ్లు నడవడానికి వీలు లేకుండా తయారై అధ్వానంగా మారాయి.మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో ప్రస్తుతం కాలనీలు వెలుస్తున్నాయి. కానీ రోడ్లు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి.

ముఖ్యంగా కొత్తగా మున్సిపాలిటీలో విలీనమైన ఐదు గ్రామాల పరిధిలోని రోడ్లు ఇప్పటి అధ్వానంగా తయా రయ్యాయి. మున్సిపాలిటీలోని చాలా ప్రాం తాల్లో నేటికీ మట్టిరోడ్లే దర్శనం ఇస్తున్నాయి. చెత్త చెదారంతో ఇరువైపులా మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి.అనేక ప్రాం తాల్లో మట్టిరోడ్లు గుంతలు పడి కాలనీల్లో ఉండే వాహనదారులు,ప్రజలు ఈ రోడ్లపై తిరగడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు కాలనీల్లో మట్టిరోడ్లను గుర్తించి పక్కా రోడ్లను ఏర్పాటు చేయాలని వివిధ కాలనీల ప్రజలు కోరుతున్నారు.

కరెంట్ పోతే..కంట్రోల్ రూంకు కాల్ చేయండి

మేడ్చల్, మార్చి 11: విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే కంట్రోల్ రూం(ఫ్యూజ్ ఆఫ్ కాల్)కు కాల్ చేయాలని పట్టణ ఏఈ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 9490153566 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేయాలన్నారు. అలాగే మెరుగైన సేవలకు 94408131 64, 94408131 44 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా కూడా తమను సంప్రదించవచ్చన్నారు. మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు కాలనీ అసోసి యేషన్ వాట్సాప్ గ్రూప్‌ల్లో లైన్‌మెన్ కాంటాక్ట్ నెంబరు యాడ్ చేయాలని ఆయన కోరారు.

చట్టానికి లోబడి వైద్య సేవలు అందించాలి

ప్రైవేటు దవాఖానను తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో శోభారాణి

మల్కాజిగిరి,మార్చి,11: ప్రైవేటు దవాఖానలు చట్ట పరిధిలో వైద్య సేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శోభారాణి సూచించారు. మంగళవారం మల్కాజిగిరిలోని ప్రైవే ట్ దవఖానాల్లో జిల్లా వైద్య అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎంఎస్ అనుకృష్ణ, ఎంఎస్ డీఎం దవాఖానలను సీజ్ చేశారు.

సెల్‌ఫోన్ అతిగా చూడొద్దనందుకు బాలుడు అదృశ్యం

జాషువా (ఫైల్)

పీర్జాది కూడా మార్చి 11:సెల్‌ఫోన్ అతిగా చూస్తున్నావని మందలించడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసుల కథనం ప్రకారం ..పీర్జాదిగూడ శ్రీకృష్ణానగర్ కాలనీలో నివాసముంటున్న నేతల నారాయణ మూర్తి కుమారుడు జాషువా (15) స్థానికంగా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. గత కొన్ని రోజులుగా సెల్ ఫోన్ అతిగా చూడడంతో గమనించిన తండ్రి ఈ నెల 10వ తేదీన ఫోన్ చూడొద్దని మందలించడంతో మనస్థాపానికి గురైన జాషువా ఇంట్లో ఎవరు చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు వెతికిన ఫలితం లేకపోవడంతో మంగళవారం రాత్రి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రాములు

శామీర్‌పేట, మార్చి 11: పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా శామీర్‌పేట పోలీసులు అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రాములు వెల్లడించారు. ఈనెల 9వ తేదీన శామీర్‌పేట పోలీసులు బాహ్య వలయ రహదారి రోటరీ 2 వద్ద వాహన తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో అటుగా వచ్చిన లారీని తనిఖీ చేయగా 24 టన్నుల ప్రజా పంపిణీ బియ్యం రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. రవాణా చేస్తున్న వారికి అదుపులోకి తీసుకొని విచారించగా ఎల్‌బీనగర్‌లోని ఆటో నగర్ నుంచి సిద్దిపేటకు బియ్యాన్ని రవాణా చేస్తున్నట్టు తేలింది. 9వ తేదీన అర్ధరాత్రి తర్వాత మెదక్ జిల్లా నిజాంపేట మండల నందిగామకు చెందిన బలిజ మహేందర్‌తట (ఏ3) లారీలో సిద్దిపేటకు చెందిన బియ్యం వ్యాపారి శశికుమార్(ఏ1), అదే పట్టణానికి చెందిన సరఫరాదారు మహమ్మద్ మజార్(ఏ2) రామాయంపేట నుంచి ఎల్బీనగర్‌లోని ఆటో నగరకు వెళ్లారు. ఎల్బీ నగర్‌లో 24 టన్నుల ప్రజా పంపిణీ బియ్యం(180 బస్తాలు)లోడ్ చేశారు.ఉదయం7గంటల ప్రాంతంలో ఆటో నగర్ నుంచి సిద్దిపేటకు శశికుమా ర్, మజార్ బియ్యం లోడ్‌తో బయల్దేరారు. వాహనాల తనిఖీలు చేపట్టిన శామీర్‌పేట పోలీసులకు 24 టన్నుల ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. లారీలో ఉన్న శశికుమార్, మజార్‌ను అరెస్ట్ చేయడంతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, పౌర సరఫరాల శాఖకు అందజేశారు. లారీని సీజ్ చేశారు. ఈ కేసులో రామాయంపేటకు చెందిన లారీ డ్రైవర్ సర్దార్‌ను ఏ4గా, లారీ క్లీనర్ నరం చంద్రను ఏ5గా, సిద్దిపేటకు చెందిన కూలీలు సామల సాయి కుమార్, గంజి అశోక్‌లను ఏ6, ఏ7గా గుర్తించి, కేసు నమోదు చేసినట్టు ఏసీపీ రాములు తెలిపారు. దర్యాప్తు చేపట్టామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనాథ్, ఎస్సైలు పాల్గొన్నారు.

దొంగలు బాబోయ్ దొంగలు

ఎన్ఎఫ్‌సీనగర్‌లో బీరువా తాళాలు పగులగొట్టి వస్తువులను చిందరవందరగా చేసిన దొంగలు

- ఎన్ఎఫ్‌సీనగర్‌లో వరుస చోరీలు
- భయాందోళనలో కాలనీవాసులు
- తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్
- గస్తీ పెంచని పోలీసులు

ఘట్‌కేసర్, మార్చి 11: ఎన్ఎఫ్‌సీనగర్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతుండటంతో స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతనెల రోజులుగా నాలుగు ఇండ్లల్లో దొంగతనాలు జరిగి నగలు, నగదును ఎత్తుకెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉంటే చాలు దొంగతనాలు జరుగుతునే ఉన్నా పోలీసులు గస్తీ పెంచటంలో విఫలం అవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి తర్వాత ఎన్ఎఫ్‌సీనగర్ సీ-2 కాలనీలో నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగి విజయ భాస్కర్ రెడ్డి సోమవారం రాత్రి డ్యూటికి వెళ్లి మంగళవారం ఉదయం వచ్చే సరికి ఇంట్లోని బీరువాలు పగులగొట్టి అందులోని 2 తులాల బంగారు, 2 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. లక్ష్మీనగర్ కాలనీలోని గుండు గిరి బంధువుల వివాహానికి వెళ్లగా ఇంట్లో దొంగలు పడి వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. అక్కడే నివాసం ఉంటున్న నండూరి పద్మావతి ఇంటి తాళాలు పగులగొట్టగా ఏమి దొరకలేదు. మరో ఇంట్లో చోరీ జరిగినా వస్తువులు పోలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు క్లూస్ టీం రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

శామీర్‌పేట,మార్చి11: కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడని నెపంతో నల్గొండ జిల్లాలో ప్రణయ్ అనే దళిత యువకుడిని సుపారి ఇచ్చిన హత్య చేయించిన ఘటనలో న్యాయం గెలిచిందని సీపీఎం మండల కార్యదర్శి నరేశ్ అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 128 కుల దురహంకార హత్యలు జరిగాయని, ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందని, జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మేడ్చల్ మండల కమిటీ సభ్యులు కొమురయ్య, రమేశ్, నర్సింగ్ రావు, ప్రశాంత్, నర్సింగ్‌రావ్, నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

జవహర్‌నగర్, మార్చి11: సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి. అభివృద్ధికి సహకరించాలని, మొండి బకాయిలను వదిలిపెట్టబోమని మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎన్.వసంత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తిపన్నులను మీ ఇంటికి వచ్చే సిబ్బందితో గాని, ఆన్ లైన్‌లో కానీ చెల్లించి రశీదును పొందాలని సూచించారు. ఈ నెల 31వరకు చెల్లించాలని, లేందంటే రెడ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత

మల్కాజిగిరి మార్చి 11: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తామని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత అన్నారు మంగళవారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా ఆమె బాధ్యతలు తీసుకున్నారు.

కంపెనీ సెక్రటరీ కోర్సుపై సదస్సు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విక్రమ్ రెడ్డి

రామంతాపూర్,మార్చి 11:ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కంపెనీ సెక్రటరీ కోర్సుపై విద్యార్థులకు లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, ఐసీఎస్ఐ చాప్టర్ రిసోర్స్ పర్సన్ ఇఎస్పీ విక్రమ్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రవిప్రసాద్,ఎన్ రాజశ్రీ,జె.విశ్వనాథ్‌కుమార్, యమునారాణి,చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ తరువాతే ఉద్యోగాలను భర్తీ చేయాలి

కీసర, మార్చి 11: కీసరలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెండో రోజు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సొసైటీ ఫర్ సోషల్ అడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగిన తరువాతనే ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

గురుకుల్ అభివృద్ధే లక్ష్యం

ఘట్ కేసర్, మార్చి 11: ఘట్‌కేసర్ పట్టణంలోని శిథిలావస్థకు చేరుకున్న గురుకుల్ విద్యాల యాన్ని అభివృద్ధి చేసి పూర్వవైభవం తీసుకువచ్చే వరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని గురుకుల్ పూర్వ విద్యార్థి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేయాలని చేపట్టిన సేవ్ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థి గోరుకంటి శ్రీనివాస్ సీఎం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంగళవారం ఉత్తరాలను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్ కుమార్, వెంకటేశ్, ప్రసన్న, శ్రీనివాస్, శివరాత్రి సురేశ్, అభిలాష్ యాదవ్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.



సీఎం,మంత్రులకు ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

పవర్ బోరు మరమ్మతులకు కృషి

నేరేడ్‌మెట్, మార్చి 11: గౌతంనగర్ డివిజన్‌లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి , డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ ఆదేశాల మేరకు మం